ఏనుగుల బారి నుండి ప్రజలకు రక్షణ కల్పించండి

బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.20 లక్షలు పరిహారం ఇవ్వాలి

సిపిఐ డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి: పార్వతీపురం మన్యం జిల్లాలో ఏనుగులు దాడిలో మం^ణించిన ఒక్కో కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం20 లక్షలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని. ఏనుగుల దాడులలో నష్టపోయిన రైతులకు పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని సిపిఐ బొబ్బిలి పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అటవీశాఖ అధికారులు జిల్లాయంత్రాంగం ఏనుగులను గ్రామాల్లో చొరబడకుండా అడవి కైనా తరలించాలనీ లేదా జూ ప్రదర్శనశాల కైనా తరలించి ప్రజలు ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఏనుగుల దాడిలో మృతిచెందిన బలిజిపేట మండలం శివరాంపురం పంచాయతీలోని చెల్లంపేట గ్రామానికి చెందిన అడపా దేశనాయుడు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.20 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని పార్వతీపురం మన్యం జిల్లాలో ఐదు మండలాలలో గతంలో, ప్రస్తుతం బలిజిపేట మండలంలో ఏనుగులు సంచరించి లక్షలాది రూపాయలు పంట నష్టం చేశాయని గ్రామాల్లో పశువులను చంపేశాయన్నారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి ఏనుగుల నుండి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న, సిపిఐ పట్టణ నాయకులు వై బాబ్జి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి : కర్రోతు

విశాలాంధ్ర-భోగాపురం : ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని నెల్లిమర్ల టిడిపి ఇంచార్జి కర్రోతు బంగార్రాజు అన్నారు. నెల్లిమర్ల మండలం అలుగోలు గ్రామంలో వేంచేసి ఉన్న పైడిమారమ్మ తల్లి అమ్మవారి ఆలయం నిర్మాణం కొరకు యాభై వేల రూపాయలు విరాళంగా కర్రోతు బంగార్రాజు పోలిపల్లిలో అయన స్వగృహంలో కమిటీ సభ్యులకు నగదు అందజేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అందుకే దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు ఆల్తి బాబురావు గారు,డీలర్ కెల్ల నారయణ, అప్పలనాయుడు, కెల్ల పాపారావు,కెల్ల రమేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను కఠినంగా అమలు చేయాలి

విశాలాంధ్ర-వేపాడ: ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కోడ్ అమల్లోకి వచ్చి నందున నియమావళిని కఠినంగా అమలుచేయాలని తహశీల్దార్ కృష్ణంరాజు కోరారు. తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం గ్రామ రెవెన్యూ అధికా రులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతం గా వీఆర్వోలు వ్యవహరించి మండలంలోని అన్ని గ్రామాలను జల్లెడ పట్టిపార్టీల నాయకులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు, బ్యానరులు, గోడ పత్రికలను వెంటనే తొలగించాలన్నారు. అలాగే వివిధ పార్టీల నాయకుల విగ్రహాలకు కూడా ముసుగులు వేయాలన్నారు. అలాగే అనుమతి లేకుండా సభలు సమావేశాలు నిర్వహించడం, మైక్‌సెట్‌లతో ప్రచారం జరపడం వంటివి నిషేదించినందున అటువంటి వాటిపై కఠినంగా వ్యవహరించి అదుపు చేయా లన్నారు. వీఆర్ఓ లంతా అప్రమత్తంగా ఉండి ఎన్నికల నియమావళి అమల య్యేలా చూడాలని కోరారు. సమావేశంలో ఉప తహశీల్దార్ సన్యాసి నాయుడు,ఆర్ ఐ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓ త్రినాధ్‌రావు ఎంపీపీ స్కూల్ పరిశీలన

విశాలాంధ్ర-తెర్లాం: మండలం లో జగన్నాధవలస ఎంపిపి స్కూల్ ను ఎంఈ ఓ జే.త్రినాధరావు పరిశీలించారు. స్కూల్, అసెంబ్లీ నీ విద్యార్థుల అకాడమిక్ లెవెల్స్ ను పరిశీలించారు. వర్క్‌బుక్స్, నోట్ బుక్స్, హోంవర్క్ బుక్స్ ను తనిఖీ చేశారు. టీచర్స్ డైరీస్ ను,నాడు నేడు పనులను పరిశీలించారు.

ఆరోగ్యానికి దంత సంరక్షణ అత్యంత ఆవశ్యకం

మేయర్ విజయలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: శారీరక ఆరోగ్యానికి దంత సంరక్షణ అత్యంత ఆవశ్యకమని మేయర్ విజయలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం 11వ డివిజన్లోని నగరపాలక సంస్థ పాఠశాల ఆవరణలో ఇండియన్ దంత వైద్యశాల ఆధ్వర్యంలో డా. బాలాజీ మురపాల నేతృత్వంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. డివిజన్ ప్రాంతంలో ఉన్న మహిళలకు, పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాన్ని మేయర్ విజయలక్ష్మి ప్రారంభించారు. మహిళలకు, విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణలో దంత సంరక్షణ ఎంతో ముఖ్యమైనదన్నారు. దంతాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతంగా ఉంటామని చెప్పారు. నిరుపేదలైన మహిళలకు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి దంత వైద్య శిబిరాలు విరివిగా నిర్వహించి మరింత మందిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో దంత వైద్యశిబిరం నిర్వాహకులు డా. బాలాజీ మురపాల, వైసిపి నాయకులు వెంపడాపు శ్రీనివాసరావు, పింకీ లక్ష్మి, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

జపాన్ ఎలక్ట్రానిక్స్ పరికరాల తయారీ అద్భుతం

విశాలాంధ్ర-నెల్లిమర్ల : రెండో ప్రపంచ యుద్ధం అనంతరం జపాన్ ఎలక్ట్రానిక్స్ పరికరాల తయారీలో అద్భుత ప్రగతి సాధించిందని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు అన్నారు. మంగళవారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్యానికి, పారిశుద్యానికి కూడా అక్కడ అధిక ప్రాధాన్యతనిచ్చారని వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న జపాన్ కు చెందిన కెనిచి ఇషికవా మాట్లాడుతూ జపాన్ లో యువత కంటే వృద్ధుల శాతం అధికంగా ఉందన్నారు. వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని భారత్‌లో వృద్ధులకు అమలుచేస్తొన్న పధకాలకై తాము భారతీయ బ్యాంకింగ్ రంగాన్ని సందర్శించినట్టు తెలిపారు. ఏయూ పూర్వవిద్యార్థి సన్యాసిరావు మాట్లాడుతూ తాను వీసీ ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు శిష్యునిగా తెలిపారు. ఆయన వద్ద ఎలక్ట్రానిక్స్‌లో శిక్షణ పొందా నన్నారు. తానిపుడు 350 గిగాహెజ్ పరికరాల తయారీ రంగంలో ఉన్నానన్నారు. కార్యక్రమంలో జపాన్ కు చెందిన దేశస్థులు యోషియాకి ఆనస్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎస్వీ రమణారావు,తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ పారిశుధ్య గ్రీన్ అంబాసిడర్ల సమస్యలు పరిష్కరించాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-గుర్ల: గ్రామీణ ప్రాంతాల్లో చెత్తాచెదారం, కాలువలు తీసే పారిశుద్ధ్య కార్మికులు గ్రీన్ అంబాసిడర్లు ఎదుర్కొంటున్న సమస్యల ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పురం అప్పారావు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏ.పి గ్రీన్ అంబా సిడర్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్.పి.డి.ఓ కార్యాలయం ముందు నిరసన ధర్నా జరిగింది. డిమాండ్ల సాధనకై జరుగుతున్న పోరాటానికి సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. మీ పోరాటం విజయవంతం కావాలని కాంక్షిస్తున్నామన్నారు. భవిష్యత్తులో జిల్లాలో మొత్తం అన్ని గ్రామాల్లో ఉన్న గ్రీన్ అంబాసిడర్ వర్కర్లుని కదిలించి పెద్ద ఎత్తున పోరాటాలకి, అవసరమైతే సమ్మెకు సన్నద్ధం కావాలని పిలుపు నిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్మికులకు మీరు అసెంబ్లీలో చెప్పిన ప్రకారం రూ.18 వేలు వేతనం పెంచకపోతే ప్రత్యక్ష పోరాటం తప్పదని హెచ్చ రించారు. పెండింగులో ఉన్న జీతాలు తక్షణమే చెల్లిం చాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరమయ్యేవరకు గ్రీన్ అంబా సిడర్ కార్మికులందరికి ఏఐటీయూసీ అండగా ఉంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య పిఎఫ్, ఐఎస్ఐ సదుపాయాలు లేక రోగాలు వస్తే బాగుచేయించుకునే అవకాశాలు కూడా లేవన్నారు. ఇప్పటికైనా కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే దశాలవారి పోరాటాలు తప్పవని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దాసరి పూడయ్యా, కార్యదర్శి బొత్స పోలిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య మేళా ర్యాలీ

విశాలాంధ్ర-భోగాపురం: క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా పోలిపల్లి పి.హెచ్.సి. వైద్య సిబ్బంది ఆరోగ్య మేళా ర్యాలీని మంగళవారము మండల కేంద్రమైన భోగాపురంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి తిరుపతిస్వామి మాటా్లడుతూ వ్యాయామంతోనే అనేక రోగాలు నివారించుకోవచ్చని అన్నారు.వ్యాధులు వచ్చిన తరువాత వ్యాయామము చికిత్స చేసుకొనే కన్నా రాకముందే ప్రతీ ఒక్కరూ వ్యాయామము చేస్తే వ్యాధులు రాకుండా అరికట్టుకోవచని వైద్యాధికారి తిరుపతి స్వామి అన్నారు. సైకిల్ తొక్కడం, నడవడం నిత్యము అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్య సూపర్వైజర్ లు సుధాకర్, ఏ.యన్ఎం.లు. పద్మావతి, కె.అరుణ, హెల్త్ అసిస్టెంట్ రమణ, ఎం.ఎల్.హెచ్.పి.లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ఎంపిటిసి 'మీసాల' అకృత్యాలపై కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు

విశాలాంధ్ర-గరివిడి : మండలంలో కోనూరు గ్రామంలో శ్రీ రామ తులసి మోడర్న్ రైస్‌మిల్లు యజమాని మీసాల సూర్యనారాయణ అకృత్యాలపై, ఆ గ్రామ సర్పంచ్ బూడి శ్రీరాములతో పాటు మరో 10 మంది ఆయనపై స్పందనలో ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కలెక్టర్ ఎస్పీలు ఆదేశాలమేరకు విచారణ చేపట్టారు. మంగళవారం ఉదయం సిఎస్‌డిటి శోభ విచారణ చేపట్టారు. గ్రామస్తులు, బాధితుల వివరాలివి. రైతులు, వ్యాపారుల వద్ద ధాన్యంతీసుకొని సొమ్ము ఇవ్వకపోగా, తిరిగి దాడులు చేయడం నిత్యకృత్యం. సొంత తమ్ముడు మీసాల నారాయణరావు ట్రాక్టర్ అద్దె డబ్బులు అడిగినందుకు బుర్ర బద్దలు గొట్టిన ఘనుడు తన వద్ద ట్రాక్టర్ డ్రైవర్ గా 3 ఏళ్లు పనిచేసిన ముద్దాడ హరి కి రోజువారీ బెటా 100 చొప్పున ఇచ్చి, మొత్తం ఎగ్గొట్టి తిరిగి దాడి చేసిన ఘన చరిత్ర ఇతడిది. రైస్‌మిల్లు ను పూర్తిస్థాయి ప్రభుత్వ శాఖల అనుమతులు లేకుండా నడపడం, తూనికలు కొలతలలో మోసం చేయడం, ప్రజా పంపిణీ బియ్యం రీసైక్లింగ్ చేసి అమ్మడం వంటి అక్రమాలకు అంతేలేదు. సర్పంచ్ బూడి శ్రీరాములు అధ్వర్యంలో కలెక్టర్, ఎస్పీ, విజయనగరం కు స్పందన లో పిర్యాదు చేశారు.

కంటి శస్త్ర చికిత్సలకు 15మంది ఎంపిక

విశాలాంధ్ర-జామి: మండలంలోని భీమసింగిలో సర్పంచ్ జొన్నాడ వెంకటలక్ష్మి, వైసీపీ నేత సత్యంనాయుడుల ఆధ్వర్యంలో విశాఖకు చెందిన శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి సిబ్బంది మంగళవారం ఉచిత కంటి వైద్య పరీక్షలను నిర్వహించారు. గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో నిర్వహించిన ఈశిబిరానికి దాదాపు 60 మందికి పైగా కంటి సంభందింత వ్యాధులతో రోగులు వచ్చి తనిఖీలు చేయించు కున్నారు. వీరిలో 15మందికి శస్త్ర చికిత్సలు అవసరమని వైద్యులు గుర్తించారు. వీరికి ఉచితంగా తామే ఖర్చు పెట్టి ఆపరేషన్ చేసి తిరిగి ఇంటికి చేర్చుతామని శంకర్ ఫౌండేషన్ క్యాంపు కోఆర్డి నేటర్ జోగారావు తెలిపారు. మిగిలిన వారికి మందులను అందజేసారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులతోపాటు వి.శంకర్, ఎ. సురేష్, మజ్జి మోహన్‌రావు,జి. కృష్ణమూర్తి, జె. త్రినాథ్, జె. అప్పారావు, రెడ్‌క్రాస్ సొసైటీ జీవితకాల సభ్యులు కె. మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

వివేకా హత్యా నిందితులను పట్టుకోవడంలో వైసిపి విఫలం

విశాలాంధ్ర-చీపురుపల్లి : మంగళవారం చీపురుపల్లి కార్యాలయంలో జగనాసుర రక్తచరిత్ర గోడపత్రిక, పుస్తకంను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ మాజీమంత్రి వివేకానంద రెడ్డి 2019 మార్చి 15 రాత్రి 1గంట నుండి 3గంటల మధ్య అతికిరాతకంగా హత్య చేశారన్నారు. దోషులను ఎందుకు పట్టుకోలేకపోతున్నారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సోదరి సునీత, తన తండ్రి వివేకానంద రెడ్డి హత్య కేసు ఏపీ ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం చేధిస్తారని నమ్మకం లేక, సుప్రీంకోర్టు ద్వారా పక్క రాష్ట్రానికి కేసును బదిలీచేసుకున్నారన్నారు. దీన్ని బట్టి చూస్తుంటే జగన్ ప్రభుత్వంపై సొంత చెల్లెలుకు ఉన్న నమ్మకం ఏంటో అర్థం అవుతుందన్నారు. వివేకానంద రెడ్డి హత్య కు కడప ఎంపీ సీటే ప్రధాన కారణం అని సిబిఐ చార్జిషీట్ దాఖలు చేసినట్టు గుర్తుచేశారు.

గుండెపోటు కాదు... గొడ్డలి పోటు...

జగనాసుర రక్త చరిత్ర పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: వైయస్ వివేకానంద రెడ్డి ది ముమ్మాటికి హత్యని, గొడ్డలిపోటును... గుండెపోటుగా చిత్రీకరించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి కుట్ర చేశారని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ నాయకుడు కంది మురళి నాయుడు, టిడిపి జిల్లా అధికారి ప్రతినిధి కనకల మురళి,పట్టణ అధ్యక్షుడు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి గంట పోలి నాయుడు విమర్శించారు. అశోక్ బంగ్లాలో మంగళ వారం జగనాసుర రక్త చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హత్యరాజకీయాలకు పాల్పడుతూ ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని మండిపడ్డారు. రాజకీయంకై తన సొంత బాబాయిని హత్యచేయించిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వానికి హత్య రాజకీయాలు తప్ప ప్రజాసంక్షేమం ఎంత మాత్రం పట్టదని ఎద్దేవా చేశారు. వివేకానంద రెడ్డిని గొడ్డలితో నరికి, గుండెపోటుగా చిత్రీకరించేందుకు కుట్రలు చేసిన సీఎం జగన్‌తో పాటు ఎంపీ అవినాష్ రెడ్డిలు ముమ్మాటికి దోషులేనని, వీరిద్దరిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మూడున్నర ఏళ్లుగా రాష్ట్రంలో జగన్ రక్తచరిత్ర నడుస్తోందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిపై దాడులు చేయడంతో పాటు హత్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హత్య రాజకీయాలకు పాల్పడుతున్న ఈ ప్రభుత్వాన్ని సాగనంపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రైతుబజార్లో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు విక్రయాలు ప్రారంభం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: రైతులు ప్రకృతి వ్యవసాయంచేస్తూ పండిస్తున్న ఆకుకూరలు, కాయగూరలు, వరి తదితర ఉత్పత్తులను కొనుగోలు చేసుకుని తింటున్న ప్రజలకు రైతు సాధికార సంస్థ, వ్యవసాయ శాఖ, ఏపిసిఎస్ఎఫ్ శృంగవరపుకోట రైతుబజార్లో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకొచ్చింది. రైతుబజార్లో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలను సోమవారం డిపిఎం అధికారి ఆనందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శృంగవరపుకోట నియోజకవర్గంలో గల ఐదు మండలాలకు చెందిన ప్రకృతి వ్యవసాయ రైతులు పండించిన కాయగూరలు ఆకుకూరలు, రాగులు, సజ్జలు, అరికెలు, బియ్యం, బెల్లం, వేరుశనగ నూనె, చిరుధాన్యాలు, కొర్రలు బియ్యం, అరిక బియ్యం, గంటి బియ్యం, ఊద బియ్యం, జొన్నలు, సజ్జలు, దోస పప్పు, కొమ్ము శనగలు, చింతపండు తదితర ఉత్పత్తులను రైతుబజార్ ధరలకే విక్రయాలు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో కృత్రిమ వ్యవసాయ ఉత్పత్తులను వినియోగిస్తూ ప్రజలు అనేక రోగాలు బారినపడుతున్నారన్నారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ప్రతి ఒక్కరూ వినియోగించి, మంచి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏవో రవీంద్ర, వీఏఏ రవి, ఎన్.ఎఫ్.ఏ నీలిమ, ఏఎంపీ సురేష్, ఏంటీలు సింహాచలం, కోటిబాబు, ఎంఎస్ లు త్రిమూర్తులు, నాగమణి,రామలక్ష్మి పీఆర్పే శరణ్ ,రైతు బజార్ ఈవో సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నవధాన్యాలు సాగు-నేల తల్లికి బాగు

విశాలాంధ్ర-డెంకాడ: పకృతి వ్యవసాయంలో భాగంగా మంగళవారం విజయనగరం-డివి జన్, డెంకాడ మండలం సింగవరం గ్రామం మంగళ వారం గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దలు, ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు మహిళా సంఘాల సభ్యులు పాల్గొని నవధాన్య సాగు చేద్దాం-నేలతల్లికి జీవం పోద్దాం అనే నినాదాలతో రైతులకు అవగాహన కల్పించి, వారితో ర్యాలీ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఎతఓ రామకోటి, పకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ వనజ,మాటలు ఆడుతా వరి పంట వేయడానికి 45 రోజులు ముందు, 1 ఎకరాకు 13 కేజీలు నవధాన్యాలు వేయడంవల్ల భూమి గుల్ల బడుతుంది.. తగ్గుతుంది. భూమి, నీరు, వాతావరణం కాలుష్య తగ్గుతుంది అదేవిధంగా పంట దిగుబడి, నాణ్యత పెరుగుతుంది. నవధాన్యాలు ఎదిగిన 30 రోజుల నుండి పశువులకు పశుగ్రాసంగా వాడినట్లయితే పశువుల పాల దిగుబడి, వెన్న శాతం పెరుగుతుంది. రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో ఏఈఓ రామకోటి పకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ వనజ, మండల యాంకర్ %ూ%.గురుమూర్తి రైతులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొనడం జరిగింది.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన తహశీల్దార్ రమణ

విశాలాంధ్ర-సీతానగరం: వచ్చేనెల 13న జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు దృష్ట్యా మండల కేంద్రంలో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో పోలింగు కేంద్రంను తహశీల్దార్ ఎన్వీ రమణ బుదవారం తనిఖీ చేసారు. పోలింగు కేంద్రం 82 కేంద్రంలో ఉండే వసతులు గూర్చి హెచ్ఎం ఇల్లా ప్రసన్న లక్ష్మితో చర్చించారు. ఈ పోలింగు కేంద్రంలో అన్ని వసతులున్నాయని చెప్పారు. విద్యుత్, రోడ్లు, మంచినీటి సౌకర్యం, ఫర్నేచర్ అన్నీ అనుకూలంగా ఉన్నాయని చెప్పారు. పదోతరగతి గది పోలింగు కేంద్రంగా గుర్తించామని చెప్పారు. మండలంలో ఇదొక్కటే పోలింగు కేంద్రంగా ఉండి ఎన్నికలు ఇక్కడే జరుగు తాయని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమ ల్లోకి వచ్చినట్లు చెప్పారు. అన్ని గ్రామాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు చేయాలని ఆదేశించామని చెప్పారు.

ఏనుగుల నుండి ప్రజలను రక్షించండి



విశాలాంధ్ర- పార్వతీపురం టౌన్: బలిజిపేట మండలం లోని చెల్లంపేట గ్రామానికి చెందిన ఏనుగు బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. మంగళవారం పార్వతిపురం మన్యం జిల్లా కేంద్రంలో జిల్లా ఫారెస్ట్ అధికారిణి జీఏపి ప్రసూన ను జనసేన పార్టీ జిల్లా నాయకులు వంగల దాలినాయుడు, రాజాన రాంబాబు, సిరిపురం శంకర్ తదితరులు కలిసి ఏనుగుల భారి నుండి జిల్లా ప్రజలను రక్షించాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం ఉదయం బలిజిపేట మండలం చెల్లంపేట గ్రామానికి చెందిన అడపా దేశినాయుడును ఏనుగులు పొట్టన పెట్టుకు న్నాయని, ఆ కుటుంబాన్ని తక్షణమే ఆదుకోవాలని కోరారు. ఇప్పటివరకు జిల్లాలో ఏనుగులు మారణహోమాన్ని సృష్టిస్తూ పదిమంది వరకు మట్టు పెట్టా యన్నారు. భవిష్యత్తులో ప్రజల ప్రాణాలు పోకుండా ఏనుగుల నుండి రక్షణ కల్పించాలన్నారు. అలాగే ఏనుగుల ధ్వంసం చేసిన రైతుల పంటలు, ఆస్తి నష్టానికి నష్టపరిహారం బకాయిలు చెల్లించాలన్నారు. జిల్లాప్రజలకు ఏనుగుల భారి నుండి శాశ్వత పరిష్కారం కల్పించాలన్నారు. కురుపాం, పార్వతీపురం, పాలకొండ నియోజకవర్గాలలోని ఆయా మండలాల్లో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న గజరాజుల నుండి ప్రజలకు విముక్తులను చేయాలన్నారు.ఈ సందర్భంగా ఆమెకు వినతిపత్రం అందజేశారు.అనంతరం జిల్లా అటవీ శాఖ అధికారిణి మాట్లాడుతూ బాధిత కుటుంబానికి రూ.5 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే కోమరాడ మండలం ఆర్తాం గ్రామానికి సమీపంలో ఉన్న కొండ ప్రాంతాన్ని ఏనుగులకు ఆవాసంగా మార్చేందుకు గాను సంబంధించిన నివేదికను ప్రభుత్వానికి సమర్పించామన్నారు.

శతశాతం ఇ-క్రాప్, ఇ- కెవైసీ నమోదు చేయించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లాలో శతశాతం ఇ-క్రాప్, ఇ- కెవైసీ నమోదు చేయించాలని కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయ, అనుబంధశాఖల మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముందుగా వ్యవసాయ మరియు అనుబంధ శాఖలైన ఉద్యానవన, పశు సంవత్సర్ధక, మత్స్యశాఖలలో అమలవుతున్న పధకాల పురోగతిని కలెక్టరు సమీక్షించారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ఇ కెవైసీ చేయించుటకు నెట్ లేని ప్రాంతాలపై దృష్టి సారించి, వారిని మైదాన ప్రాంతానికి తీసుకొనివచ్చిఐ ఈకెవైసీ పూర్తిచేయాలన్నారు. మండల వ్యవసాయఅధికారులు ప్రతిరైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి, లక్ష్యాలు సమీక్షించాలని తెలిపారు. నూరుశాతం ఇ-క్రాప్,ఇ- కెవైసీ నమోదు చేయించాలని, లేనిచో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రబీపంటకు సంబంధించి ఇ-పంట నమోదు పూర్తిచేయాలని, వి.ఆర్.ఒ, వి.ఎ.ఎ.లచే ఆథరైజేషన్ చేయించాలన్నారు. జిల్లాకు 1.91 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం లక్ష్యం కాగా ఇప్పటికే 2.09 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయ్యటం జరిగిందని, మరో ముప్పదివేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, రైతులు ఆందోళన చెందవద్దన్నారు. జిల్లాలో మొదటి విడతగా రైతుభరోసా కేంద్రాలలో ఏర్పాటుచేస్తున్న 142 కస్టమర్ హైరింగ్ సెంటర్లకు అవసరమగు పరికరాలు అందించాలన్నారు. మత్స్యశాఖకు సంబంధించి లక్ష్యం 68 యూనిట్లకు వెంటనే రుణం మంజూరయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈసమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా ఉద్యాన అధికారి కె.యస్.ఎన్ రెడ్డి, జిల్లా మత్స్య అధికారి వేమూరి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-కురుపాం : ధూమపానం మద్యపానం వంటి చెడు వ్యసనాలకు యువత, ప్రజలు దూరంగా ఉండాలని రావాడ రాంబద్రపురం, మాదలంగి పిహెచ్సి వైద్య అధికారులు పి.శ్రావణ్‌కుమార్, కె.సుప్రియ పిలుపునిచ్చారు. హెల్త్ మెగా మేళా సందర్భంగా మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో క్యాన్సర్ వ్యాధిపై కురుపాంలో సైకిళ్లతో అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ క్యాన్సర్ అనేది ప్రాణాంతకమైన వ్యాధి కావున ప్రతి ఒక్కరూ చెడు వ్యసనాలకు బానిసలు అవ్వకుండా తమ ఆరోగ్యాన్ని తమరే కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు టి. శంకర్రావు , సిఆర్పి నరేష్, పాఠశాల సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఇంటా ఫైలేరియా మాత్రలు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం గ్రామాలలోని ప్రతి ఇంటికి ఫైలేరియా మాత్రలు పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ఎంపీడీవో దేవకుమార్ అన్నారు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద కార్యదర్శులు గ్రామ ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు కు సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి మక్కువ పీహెచ్‌సీ డా. హరికృష్ణ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ విధిగా ఫైలేరియా మాత్రలు పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు.

సచివాలయం వద్ద రైతుల ధర్నా



విశాలాంధ్ర-పాలకొండ: పార్వతీపురం మన్యం జిల్లా, వీరఘట్టం మండలం, చలివేంద్రి గ్రామ సచివాలయం వద్ద మంగళవారం రైతులు, ఆ గ్రామస్థులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందికి మెమోరాండం సమర్పించారు. అనంత రం రైతులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం తాత్సార్యం చేస్తుందని, ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్, ఉన్నత స్థాయి అధికారులు దృష్టికి తీసుకువెళ్లాలని రైతులు కోరారు. ధాన్యం సేకరణ గడువు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ నెల 27న కలెక్టర్ కార్యాలయం వద్ద నిరంతర ఆందోళన కార్యక్రమానికి ప్రతీ రైతు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో చీమల అన్నంనాయుడు, గౌరునాయుడు, పెద్దఎత్తున రైతులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థిని మృతి పై సమగ్ర విచారణ జరపాలి : గిరిజన విద్యార్థి సంఘం డిమాండ్

ఆశ్రమంలో గతంలో పనిచేసిన ఆరోగ్య సిబ్బంది లను తిరిగి విధుల్లో తీసుకోవాలి

విశాలాంధ్ర-కొమరాడ : మండలంలో సోమవారం ఉదయం గిరిజన విద్యార్థి మృతి చెందింది. ఉలిపిరి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థి కోలక సుమిత్ర మృతి చెందిన నేపథ్యంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గిరిజన విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. ఈమేరకు పార్వతీపురం సీతంపేట పాడేరు ఐటిడిఏ పరిధిలో ఉన్న ఆశ్రమాల్లో చదువుతున్న విద్యార్థులు ఇటీవల వరుసగా మరణిస్తున్నారు. అధికారులు సరైన పర్యవేక్షణ లేక విద్యార్థులకు పౌష్టికాహారం లేక సరైన వైద్య అందక అనారోగ్యానికి గురిఅయ్యి విద్యార్థులు మరణాలకు దారితీస్తుంది. గతంలో వసతి గృహంలో ఆరోగ్య సిబ్బందిలు విధుల్లో ఉన్నప్పుడు మరణాల సంఖ్య తగ్గింది సిబ్బందిలు విధుల్లో లేక విద్యార్థులకు సరైన వైద్యం అందడం లేదు. విద్యార్థులు మృతి కి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, మృతిచెందిన విద్యార్థి కుటుంబాలకు నష్టం పరిహారం చెల్లించాలని ఆశ్రమ విద్యార్థులకు ఉచి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని విద్యార్థుల మృతి లపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు పల్లి సురేష్ అధ్యక్షులు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని మృతిపై దర్యాప్తు నిర్వహించాలి : ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపినాయుడు

సీతంపేట: గిరిజన విద్యార్థిని మృతిపై ఐటీడీఏ అధికారులు విచారణ జరిపి కారకులపై చర్యలు తీసుకోవాలి అఖిలభారత యువజన సమైక్య జిల్లా అధ్యక్షుడు కూరంగి గోపినాయుడు డిమాండ్ చేశారు. సీతంపేట ఐటిడిఏ పరిధిలో గల పూతికవలస గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కొండగొర్రి పవిత్ర శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో మృతి చెందిన సంఘటనపై ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కూరంగి గోపి నాయుడు విచారం వ్యక్తం చేస్తూ ఐటిడిఏ అధికారులు పర్యవేక్షణ లోపం, ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వాలంటీర్లు లేక ఇటువంటి మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థిని మృతి సంఘటనపై సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు, సిపిఎం నాయకులు ఎం తిరుపతి రావు, భాస్కరరావు, గిరిజన సంఘాల నాయకులు ఆదివాసీ జేఏసీ నాయకుడు బిడ్డిక ఉమామహేశ్వరరావు, మన్య ప్రగతి చైర్మన్ గేదెల రవికుమార్, నారీ శక్తి అవార్డు గ్రహీత పడాల భూదేవి విద్యార్థి కుటుంబానికి అధికారులు ఆర్థికంగా ఆదుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

గిరిజన విద్యార్థినీల వరుస మరణాలకు... ఎవరి నిర్లక్ష్యం?

భామిని: మన్యం జిల్లా లో ఆశ్రమ పాఠశాల విద్యార్థినీలు వరుస మరణాలు. చదువు కోసం వెళ్ళిన విద్యార్థులు మృత్యువాత పడుతుండటంపై ఆదివాసీలు ఆందోళన చెందుతున్నారు. కొమరాడ మండలం ఉలిపిరి ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ కొలక సుమిత్ర అనారోగ్యంతో కే.జి.హెచ్ లో వైద్య సేవలు పొందుతూ శనివారం మృతి చెందగా, మరో విద్యార్థినీ పూతికవలస గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న కొండగొర్రి పవిత్ర అనే పదోతరగతి విద్యార్థిని సోమవారం శ్రీకాకుళం రిమ్స్ లో మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. కొద్ది రోజులుగా తీవ్ర అస్వస్థతకు గురైన విద్యార్థినినికి తల్లి తండ్రులు శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించినప్పటికి మృత్యువాత పడింది. మృతి చెందిన విద్యార్థినీ స్వస్థలం భామిని మండలం డోకులగూడ గ్రామానికి చెందిన కొండగొర్రి కేదార్ ,మయంతి ల కుమార్తె మృతి చెందటంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సబ్ కలెక్టర్ ను అడ్డుకున్న ఆదివాసీలు. విద్యార్థినీ మృతిపై ఏ.బి రహదారిపై నిరసన చేపట్టారు. సబ్ కలెక్టర్ నురుల్ కౌమర్ వాహనాన్ని అడ్డుకున్నారు.తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి.ఎం రిలీఫ్ ఫండ్ నుండి బాధిత కుటుంబానికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

చర్చలు, తీర్మాణాలు లేకుండా ముగిసిన వైనం.....

విశాలాంధ్ర-సాలూరు రూరల్: స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి జి.రాములమ్మ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది.ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎటువంటి చర్చలు, తీర్మానాలు లేకుండా సర్వసభ్య సమావేశం ముగిసినట్లు ఎంపిడిఓ గొల్లపల్లి పార్వతి తెలిపారు. ముందుగా తోణాం, బాగువలస, మామిడిపల్లి పిహెచ్‌సిలలో నూతనంగా నియమితులైన మెడికల్ ఆఫీసర్స్ అజయ్, రవికిరణ్, శ్రీకాంత్‌లను సమావేశంలో పాల్గొన్న సర్పంచ్, ఎంపిటిసిలకు పరిచయం చేశారు. అనంతరం మామిడిపల్లి పిహెచ్సీ మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్ మాట్లాడుతూ బోధకాలు నులుపురుగులు నివారణ మాత్రలు బుధవారం ఉదయం గ్రామాలలో పంపిణీ చేయనున్నామన్నారు. కార్యక్రమంలో వాలంటీర్లు. సచివాలయ సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని ఎంపిడిఓ పార్వతి సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు రెడ్డి. సురేష్, సువ్వాడ గుణవతి, ఏఎంసి చైర్‌పర్సన్ దండి అనంతకుమారి, రూరల్ సిడిపిఓ సుగుణ, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన వైసిపీ

మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు



విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: ప్రజా సమస్యలను వైసిపీ ప్రభుత్వం గాలికి వదిలేసిం దని మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇంచార్జ్ బొబ్బిలి చిరంజీవులు అన్నారు. మంగళవారం మండలంలోని పెద్ద బండపల్లి పంచాయతీ గదబావలస గ్రామాల్లో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని తెలిపారు. రానున్న రోజుల్లో చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిని చేసేవరకు అందరం కష్టపడే పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను వైసిపి ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. గ్రామాల్లో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని కనీసం ఒక అభివృద్ధి పని కూడా చేపట్టలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రజా సమస్యలపై దృష్టి సారించి పరిపాలన కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో అరకు పార్లమెం టరీ ఉపాధ్యక్షులు వెంకట్ నాయుడు, డి మోహన్‌రావు, మండలధ్యక్షులు ప్రధాన కార్యదర్శిబోను దేవి చంద్రమౌళి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చదువుకోమని బలవంతం చేసినందుకు యువతి ఆత్మహత్య



విశాలాంధ్ర-బెలగాం: తల్లితండ్రులు చదువుకోమని బలవంతం చేస్తే యువతి పత్తి మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటన మంగళవారం ఉదయం జరిగింది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కొమరాడ మండలం మసిమండ గ్రామానికి చెందిన తేనెల అరుణ మండలంలోని కస్తూరిబా కళాశాలలో ఇంటర్ చదువుతుంది. తనకు చదవాలని లేదు, తల్లిదండ్రులు, బంధువుల బలవంతంపై చదవమంటే హాస్టల్ లో ఉంటుంది. జ్ఞాపకశక్తి తక్కువ. సోమవారం తన తండ్రితో కలసి కళాశాల నుండి ఇంటికి వెళ్లి రాత్రి ఇంటి వద్ద ఉండి తెల్లవారగానే కాలేజీకి వెళ్లమనగా నాకు చదువు అబ్బదు, నేను చదవను మరి ఎంత చెప్పినా విననుకొని ఇంటిలో ఉన్న పత్తి పంటకు వాడే గడ్డి మందును తీసుకొని గ్లాసు నీటిలో వేసుకొని త్రాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడగా గమనించిన తల్లితండ్రులు ఇంటి వద్ద కక్కించి వెంటనే తన తండ్రి బండిపై పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తీసుకొని రాగా వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేశారు.

భారత విద్యార్థి ఫెడరేషన్ నాయకులపై దాడులు ఆపాలి

ఎస్.కోట మండల కేంద్రంలో రాస్తారోకో

విశాలాంధ్ర-శృంగవరపుకోట: భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) నాయకులపై దాడులు ఆపాలని, తమ రాష్ట్ర నాయకుడు పవన్ పై దాడి చేసిన పోలీసులని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఎస్.కోట. పట్టణంలో మంగళవారం రాస్తారోకో, ర్యాలీ నిర్వహించారు. ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పవన్ కుమారుపై యూనివర్సిటీలో పోలీసులు చేసిన దాడిని ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి పి.రామ్మోహన్ రావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మచిలీపట్నంలో గల కృష్ణా యూనివర్సిటీలో పూర్తికాని భవనాల్లో క్లాసులు నడపడంవల్ల ఇద్దరు విద్యార్థినులకి విద్యుత్ షాక్ తగలడంతో విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యారు. దీంతో విద్యార్థులకి న్యాయం చెయ్యాలని శాంతియుతంగా కళాశాల ముందు ఎస్.ఎఫ్.ఐ యూనివర్సిటీలో గల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న విద్యార్థులపై, అదేవిధంగా ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పవన్‌ని బట్టలు ఊడబీకి, మెట్లపై ఈడ్చి కిందకి లాగి దాడి చెయ్యడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. విద్యార్థులకి సరైన తరగతి గదులు, మౌలిక సదుపాయాలు కల్పించమంటే సమస్యలు పరిష్కరించలేని రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సమస్యలు అడిగిన విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులపై మాత్రందాడులు చేయిస్తున్నారన్నారు. ఎవరైతే పవన్ పై దాడికి దిగిన పోలీసులు ఉన్నారో వాళ్ళపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వి.చిన్నబాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.హర్ష, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రమేష్, పైడి తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడులు ఆపాలి

విజయనగరం టౌన్: ఇటీవల కృష్ణ యూనివర్సిటీ పరిధిలో ఇద్దరు విద్యార్థినులు విద్యుత్ షాక్ కి గురయ్యారని. వారికి న్యాయంగా పోరాడుతుంటే పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ పవన్‌ని మెట్లు మీద నుండి, లాక్కొని వెళ్లి తనపై దాడి చేయడానికి రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమం పిలుపునిచ్చింది. అందులో భాగంగా మంగళవారం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ విజయనగరం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ కృష్ణ యూనివర్సిటీ పరిధిలో చాలా సమస్యలు ఉన్నాయని ఆ సమస్యలు ఎన్నిసార్లు అధికారుల దగ్గరికి తెలియజేసిన ఇంతవరకు ఆ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు సిహెచ్.రామకృష్ణ, జిల్లా గర్ల్స్ కన్వీనర్ ఎం.సౌమ్య, జిల్లా ఉపధ్యక్షుడు ఎం.వెంకటేష్ మరియు ఎస్ఎఫ్ఐ జిల్లా,పట్టణ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

నాగవంశీయులను మోసం చేసిన చంద్రబాబు

-బీసీలకు మరోసారి అన్యాయం -నాగవంశీయులు మండపాటు

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: ఇప్పటివరకు ఎటువంటి ఉన్నత పదవులను అలంకరించని నాగవంశీయలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్థానంకల్పిస్తామని ప్రకటించిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాగవంశ కులస్తులకు మోసంచేసి బీసీల ద్రోహిగా మరోసారి నిరూపించుకున్నారని నాగవంశం నాయకులు అవనాపు విజయ్, గాడు అప్పారావులు ఆగ్రహం వ్యక్తంచేశారు. అవనాపు స్వగృహంలో మంగళ వారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో భీమిలి కి చెందిన గాడు చిన్ని కుమారిని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా చంద్రబాబు ప్రకటించడంతో నాగవంశ కులస్తులమంతా ఎంతో ఆనందించామని అన్నారు. ఎన్నికల సమీపించిన సమయంలో నాగవంశకులస్తులకు బదులుగా వేరేవాళ్లకు ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించి చంద్రబాబు బీసీల వ్యతిరేకని నిరూపించుకున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎల్లప్పుడు బీసీ పక్షపాతి అని, బీసీల సంక్షేమం కోసం అనేక కార్పొ రేషన్ల ను స్థాపించిన జగన్మోహన్ రెడ్డి నిలబెట్టిన ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించేందుకు నాగవంశ కులస్తులంతా కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు. సమావేశంలో నాగ వంశ కుల పెద్దలు బేరి సత్యనారాయణ, హంస శ్రీను, మద్దిల అప్పలనాయుడు, ఎన్నింటి నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

కే ములగలో ఆరోగ్యంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : మండలం లోని కే మూలగ లో ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ఆధ్వర్యంలో ఆరోగ్యంపై అవగాహన ర్యాలీని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మడక కృష్ణవేణి, మాజీ సర్పంచ్ మడక విశ్వనాథం, జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ కృష్ణంరాజు, హెల్త్ సూపర్వైజర్ జయ, ఎంపీఈవో లక్ష్మి, ఏఎన్ఎం సునీత ఆశా వర్కర్లు పాల్గొన్నారు. ఆరోగ్య సూత్రాలు పాటించాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని విషయాలను ప్రజలకు వివరించారు దీనివలన పూర్తిస్థాయిలో ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందని తెలిపారు.

లెండిలో ఎలక్ట్రిక్ వెహికల్స్ పై అవగాహన సదస్సు



విశాలాంధ్ర-డెంకాడ: మండలంలోని జొన్నాడ వద్దనున్న లెండి ఇంజనీరింగ్ కళా శాలలో మంగళ వారం లెండి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ & టెక్నాలజీ, డెంకాడ, విజయనగరం, ఎలక్ట్రికల్ , ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగము ఆధ్వర్యంలో, విద్యార్థులకు విద్యుత్ వాహనాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా డాక్టర్. రంజన్ కుమార్ బెహరా, అసోసియేట్ ప్రొఫెసర్, ఐఐటి పాట్నా నుండి విచ్చేసి ప్రసంగంగించారు. కార్యక్రమంలో డాక్టర్ రంజన్ కుమార్ బెహరా, మాట్లాడుతూ పవర్ ఎలక్ట్రానిక్స్ మరియు డ్రైవ్స్ లో నూతన ఆవిష్కరణలు వస్తాయని అందుకు ధీటుగా ఎలక్ట్రికల్ ఇంజనీర్లు తయారవ్వాలని చెప్తూ విద్యుత్ శక్తి యొక్క ఆవశ్యకత, ఎలక్ట్రికల్ వెహికల్స్‌లో రాబోయే రోజులలో వచ్చేమార్పులు అందుకు అవసరమైన బ్యాటరీలు, ప్రత్యామ్నాయ విద్యుత్శక్తి వనరులపైన అవగాహన కలిగించారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ కె.సుబ్బరామయ్యా, సహవిభా గాధిపతి డాక్టర్ బి.వి.యస్ ఆచార్యులు, డాక్టర్ ఎం.మంగరాజు, డాక్టర్ పి.జానకి, డాక్టర్ నరేష్ తదితరులు వక్తను సత్కరించారు. ఎలక్ట్రికల్ విభాగ లోని పలువురు ఆచార్యులు విద్యార్థినీ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-గుర్ల: మండల పరిషత్ సమావేశం భవనంలో మండల సర్వసభ్య సమావేశం గురువారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. కళ్యాణి తెలిపారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పొట్నూరు ప్రమీల అధ్యక్షతన నిర్వహించే ఈ సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలన్నారు . ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు హాజరుకావాలని కోరారు.

బ్యాంకింగ్ సేవలు విస్తరించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లాలో బ్యాంకింగ్ సేవలు విస్తరించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. ప్రజలకు ఆర్థిక సేవలు అందించడం, ఆర్థిక అక్షరాస్యత కల్పించడం ధ్యేయంగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. గిరిజనులకు బ్యాంకింగ్ సేవలు మరింత వేగంగా విస్తృతం కావాలని ఆయన అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో మంగళ వారం బ్యాంకర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర బ్యాంకర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు జిల్లాలో పక్కాగా అమలు చేయాలని ఆయన సూచించారు. బ్యాంకు సేవలు విస్తృతం చేయడంతో పాటు ఆర్థిక నేరాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. దీనిపై ఆర్థిక అక్షరాస్యత కల్పించవలసిన ఆవశ్యకత ఉందని ఆయన అన్నారు. అటవీ ఉత్పత్తులు, ఇతర పంటల సాగుకు రుణాలు అవసరమని, రుణాలు ఉదారంగా మంజూరు చేయాలని కోరారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్ భూములకు వ్యవసాయ భూములతో సమానంగా రుణాలు మంజూరు చేయాలని సూచించారు. విద్యా రుణాలు అందించాలని, పశు సంవర్ధక యూనిట్లకు రుణాలు అందించాలని ఆయన అన్నారు. మండల స్థాయిలో శిబిరాలు నిర్వహించాలని ఆయన సూచించారు. నిబంధనల మేరకు జనాభా పరంగా ఏర్పాటు చేయవలసిన బ్యాంకు శాఖలను ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. సమావేశంలో భారతీయ స్టేట్ బ్యాంకు రీజనల్ మేనేజర్ ఏ.ఏ.హసీబ్, రిజర్వ్ బ్యాంకు ఏజీఎం ఏ. నాగ ప్రవీణ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ జె.ఎల్.ఎన్ మూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా పశు సంవర్ధక అధికారి డా. ఏ.ఈశ్వర రావు, జిల్లా ఉద్యాన అధికారి కె.ఎస్.ఎన్.రెడ్డి, జిల్లా మత్స్య అధికారి వేమూరి తిరుపతయ్య, డి.ఆర్.డి.ఏ పి.డి పి. కిరణ్ కుమార్, టి.పి.ఎం.యు ఏపిడి వై. సత్యం నాయుడు, జిల్లా పరిశ్రమల అధికారి పి.సీతారామ్, శ్రీకాకుళం డి.సి.సి.బి సి.ఇ.ఓ వర ప్రసాద్, ఇతర బ్యాంకుల నియంత్రణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నెంబర్ ప్లేట్లు లేని వాహనాలకు రూ.వెయ్యి జరిమానా

జిల్లా రవాణా శాఖ అధికారి మల్లికార్జున రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లను అమర్చకుండా తిరుగుతున్న వాహనాలు పట్టుబడితే 1000 రూపాయలు జరిమానాలను విధించడం జరుగుతుందని జిల్లా రవాణా శాఖ అధికారి మల్లికార్జున రెడ్డి అన్నారు.2014వ సంవత్సం నుండి ప్రభుత్వానికి నెంబరు ప్లేట్స్ కొరకు ఫీజు చెల్లించి హైసెక్యూరిటీ నెంబర్ ప్లేట్స్ వాహనమునకు అమర్చుకోకుండా సుమారు 4200 వాహనములు పార్వతీపురం మన్యం జిల్లాలో తిరుగుతున్నాయన్నారు. వీటికి సంబంధిచిన నెంబరు ప్లేట్స్ రాయఘడ రోడ్, సూర్యపీఠం ఎదురుగా గల హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్స్ ఆఫీస్ నందులభ్యమగునని అదే విధంగా ఏపి39 సీరిస్ నందు వాహనములు డీలర్ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకొని నెంబర్ ప్లేట్స్ అమర్చుకోకుండా సుమారు 500 వాహనములు జిల్లాలో తిరుగుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు.

కావున 2014 వ సంవత్సం నుండి 2018 వరకు రిజిస్ట్రేషన్ జరిగి హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్స్ తీసుకొనని వాహనదారులుకుమీ వాహనమును తీసుకొని పైన తెలిపిన హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్స్ ఆఫీస్ లో బి. ప్రసాద్, మొబైల్ 8106805850 ను సంప్రదించి మీ యొక్క వాహనమునకు హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్స్ ను అమర్చుకోవాలన్నారు. జిల్లాలో2013 వ సంవత్సం నుండి రిజిస్ట్రేషన్ జరిగి హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్స్ లేకుండా తిరుగుతున్న వాహనములకు వాహన తనిఖీలలో పట్టుబడితే 1000రూపాయలు వరకు అపరాధ రుసుము విధించబడునని హెచ్చరించారు.

జానపద కళలు భాష సంస్కృతిని పరిరక్షించు కోవాలి

గిడుగు రామ్మూర్తి జానపద కళాపీఠం వ్యవస్థాపకులు బద్రి కూర్మారావు

విశాలాంధ్ర-వేపాడ: జానపద కళలు తెలుగుభాష సాహిత్య సంస్కృతులను కాపాడు కోవాలని గిడుగు రామ్మూర్తి జానపద కళాపీఠం వ్యవస్థాపకులు బద్రి కూర్మారావు పిలుపునిచ్చారు.మండలంలోని కేజిపూడి శివారు ఎస్ కోట సీతారాంపురంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. నేటిసమాజంలో పాశ్చాత్య ధోరణులు పెచ్చుమీరిపోతున్న తరుణంలో ప్రాచీనకాలం నుండి తెలుగు రాష్ట్రాలలో సాంప్రదాయబద్ధంగా ఉన్న యక్షగానాలు,తోలుబొమ్మలాట, ఒగ్గుకథ, తప్పెటగుళ్ళు, జముకుల పాట, గరగలు, గంగిరెద్దులు, బుడగ జంగాలు, బుర్రకథ, గొరవయ్యలు, థింసా, గుస్సాడి వంటి ఎన్నో జానపద కళలుతో పాటు పలనాడు, బొబ్బిలియుద్ధం, కాటమరాజు కథలు వంటి చారిత్రకగేయాలు, మరెన్నో స్త్రీల జానపద కళారూపాలు నేడు కనుమరుగయ్యే పరిస్థితి దాపురించిన తరుణంలో వాటికి పునర్జీవం పోసెందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రపంచీకరణలో మన భాష ప్రజా కళలు, పాటలు అంతరించిపోతుండగా నేటి సమాజం విషసంస్కృతిలో పయనిస్తోందనీ ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని పరిరక్షించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. జానపద కళా పీఠం సభ్యులు, తెలుగు పండితులు పి.సురేష్ మాట్లాడుతూ జానపద కళలు, తెలుగు సంస్కృతి సాంప్రదాయాలపై అరసం రాష్ట్ర సభలలో బద్రి కూర్మారావు వంటి దిగ్గజాలు ప్రతిపాదనలు చేయడం ఎంతైనా అభినందనీయమన్నారు.

పలువురు విద్యార్థులకు అంతర్జాతీయ కరాటే టోర్నీలో పతకాలు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: పట్టణానికి చెందిన పలువురు విద్యార్థులకు అంతర్జాతీయ కరాటే టోర్నమెంట్లో పతకాలు లభించాయి. ఈ మేరకు కరాటే కోచ్ కానూరు సంతోష్ మంగళవారం విడుదల చేసిన ప్రకటన లో పట్టణానికి చెందిన ఏడుగురు విద్యార్థులకు కుమిటీ, కాటా విభాగాలలో ఈ పతకాలు లభించినట్లు తెలిపారు. విశాఖ స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో ఈనెల 9నుంచి 13వ తేదీ వరకు నిజీ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా, నాయుడు సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ నిర్వహించిన సీఎం కప్-2023 అంతర్జాతీయ కరాటే పోటీలలో ఈ పతకాలు సాధించారు. కుమిటీ విభాగంలో విద్యార్థులు బి.శివ శ్రీ హర్షసిల్వర్, ఎస్. రుషికేశవ కృష్ణ కాంస్య, పి.హేమంత్ కాంస్య, ఆర్.రుద్ర అగస్త్య కాంస్య పతకాలు సాధించారు. ఖాటా విభాగంలో బి.షణ్ముఖ శ్రీకర్ కాంస్య, ఎస్. చరణ్ కార్తికేయ కాంస్య, ఎస్.జితేంద్ర కాంస్య పతకాలను సాధించారు. అంతర్జాతీయ కరాటే పోటీలలో విజయనగరానికి చెందిన చిన్నారులు పతకాలపై అసోసియేషన్ అధ్యక్షుడు కే.సుమన్, విద్యార్థుల తల్లిదండ్రులు పట్టణంలోని పలు విద్యా, క్రీడా సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

కంటి సమస్యలపై చిన్నప్పుడే పరీక్షలు నిర్వహించుకోవాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: కంటి సమస్యలపై చిన్నప్పుడే పరీక్షలు నిర్వహించుకోవాలని వైద్యులు మంచుకుమారు స్వామి చెప్పారు. నెల్లిమర్ల మండలం సారిపల్లిలో జైత్ర కన్స్ట్రక్షన్స్ అధినేత అల్తి శ్రీనివాసరావు, గ్రామ యువత ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి 270 మంది రోగులు హాజరయ్యారు. ఇందులో 83 మందికి ఆపరేషన్లు అవసరమని చెప్పారు కుమారి స్వామి వెల్లడించారు. వీరికి ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నట్లు చెప్పారు. రోగులను వైద్యులు ప్రతిమ, శ్రీనివాసరావు పరీక్షించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బి ఆదినారాయణ, అల్తి ప్రకాశరావు, మాజీ సర్పంచులు పి వెంకటరావు, విభీషణరావు, నాయకులు బాబూరావు, ఉప సర్పంచి సారిపల్లి గోపాలమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ, ఎంపీడీఓ సచివాలయ తనిఖీ

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో మంగళవారం వి.చిన్నయ్యపేట సచివాలయం ఆకస్మిక తనిఖీచేసిన ఎంపీపీ, ఎంపీడీఓ . ఈ సందర్భంగా సచివాలయం, వాలంటీర్ల బయోమెట్రిక్ హాజరును, సమయపాలన పాటిస్తున్నారో లేదో అని గత నెల రోజుల యొక్క హాజరును ప్రామాణికముగా తీసుకోవడం జరిగింది. మరియు సిబ్బంది కార్యాలయ సమయంలో విధుల నిమిత్తం వెళ్లే కాలానికి, తిరిగి వచ్చే సమయానికి ఏ పనిమీద ఎక్కడికి వెళ్లారో మూవ్మెంట్ రిజిస్టర్ నందు పొందుపరచిన వివరాలు పరిశీలన చేసారు. తదుపరి ఎంపీపీ నర్సుపల్లి.ఉమాలక్ష్మీ మాట్లాడుతూ సిబ్బంది అందరూ స్నేహభావంతో వుండి ప్రజలకు పథకాలను అందజేయాలని సూచించారు.ఎంపీడీఓ ఎస్ .రామకృష్ణ మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటించాలని, వాలంటీర్లు సోమ, బుధ, శుక్రవారాలలో క్రమం తప్పకుండా సచివాలయంనకు వచ్చి బయోమెట్రిక్ హాజరును నమోదు చెయ్యాలని, సర్వేలు త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో వి. చిన్నయ్యపేట ఎంపీటీసీ ప్రతినిధి పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయాలి: ఏపిఎన్ఓజి

విశాలాంధ్ర-పార్వతీపురం:వార్డు, సచివాలయం ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ పార్వతీపురం మన్యంజిల్లా ఏపీఎన్జీవో సంఘం అధ్యక్షులు జివిఆర్ఎస్ కిషోర్ ,కార్యవర్గ నాయకులు జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకొని వెళ్లగా సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు. నవంబరు, డిసెంబరు 2020 సంవత్సరంలో నియామకాలుజరిగి రెండేళ్ల సర్వీసు పూర్తయి మూడు నెలలు గడుస్తున్న ప్రభుత్వం నుండి ప్రొబేషన్ డిక్లరేషన్కు ఉత్తర్వులు వచ్చినప్పటికీ జిల్లా అధికారులు స్పందించని విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే జిల్లాలోని అధికారులకు ఆదేశాలు జారీచేసి తక్షణమే రెగ్యులర్ చేయాలని తెలిపారన్నారు. రెగ్యులరైజేషన్ అవ్వకపోవడంవల్ల తక్కువగాజీతాలు వస్తున్నవిషయాన్ని చెప్పగా సమగ్రంగా కలెక్టర్ వెంటనే స్పందించి అందరు జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసి పరిష్కారానికి హామీ ఇచ్చారని తెలిపారు. వీఆర్ఏల నుండి ప్రమోట్ అయిన వీఆర్వోలకు సర్వే టెస్టులో జరిగిన అంశా లను ఆయనకు వివరించగా విఆర్వోలు అందరికీ అండగా ఉంటానని తెలిపారన్నారు.కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ వై.వి సత్యనారాయణ,ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయకుమార్ జాయింట్ సెక్రటరీలు పాల్గొన్నారు.

ప్రతిరోజు సైక్లింగ్ ఆరోగ్యకరం

డిఎంహెచ్ఓ డాక్టర్ రమణకుమారి

విశాలాంధ్ర -విజయనగరం క్రైమ్: క్రమం తప్ప కుండా ప్రతిరోజు సైక్లింగ్ చేయడం వల్ల ఆరోగ్య పరంగా ఎన్నో ఉపయోగాలు ఉంటాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్.వి. రమణ కుమారి తెలిపారు. క్యాన్సర్ నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళ వారం ఆమె జిల్లా వైదిక ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద సైక్లింగ్ ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైక్లింగ్ వలన క్యాన్సర్ నియంత్రించడంతో పాటు అధిక రక్తపోటు, మానసిక ఒత్తిడి, శారీరక బరువును తగ్గించడం వంటి ఎన్నో ఉపయోగాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మలీల, మెడికల్ కళాశాల సూపర్నెంట్ డాక్టర్ ఎస్. అప్పలనాయుడు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సూర్య నారాయణ, జిల్లా ఎస్పీడీ అధికారి డాక్టర్ పి.రవి కుమార్, డెమో చిన్నతల్లి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ ఛాంపియన్‌లో రేగిడి విద్యార్థుల సత్తా

విశాలాంధ్ర-రేగిడి: విజయనగరం జిల్లా రేగిడి ఆమదాలవలస మండల కేంద్రం జడ్పీ హైస్కూల్లో చదువుతున్న విద్యార్థులు షూటింగ్ బాల్ సీనియర్ చాంపియన్ షిప్ రాష్ట్రస్థాయిలో సత్తా చాటారు. పోటీలు ఈనెల10 నుంచి 12వ వరకు కృష్ణాజిల్లా భవలపాడు,హనుమాన్ జంక్షన్లో నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా జట్టు ప్రథమస్థానాన్ని కైవసం చేసుకుంది.పాఠశాల విద్యార్థునులు ఏ.సుమలత, ఎస్. చాందిని,పి.కావ్య, జి.పావనిలను హెచ్ఎం రామినాయుడు,ఉపాధ్యాయులు అభినందించారు.

గిరిజన గర్భిణకు అండగా మన్య ప్రగతి

చైర్మన్ గేదెల రవికుమార్

విశాలాంధ్ర -సీతంపేట: మండలం రోలుగుడ్డి గ్రామానికి చెందిన కొండంగి పద్మావతి అనే ఆదివాసీ మహిళ సోమవారం రాత్రి పురిటి నొప్పులతో పాటు పిట్స్ రావడంతో తీవ్ర అనారోగ్యానికి గురైన నేపథ్యంలో శ్రీకాకుళం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా ఆమెకు తక్షణమే ఆపరేషన్ చేయాలని 5 యూనిట్లు బ్లడ్ అవసరం అని వైద్య అధికారులు చెప్పడంతో పద్మావతి భర్త అయిన ఆరిక రమేష్ మన్య ప్రగతి చైర్మన్ గేదెల రవి కుమార్ ని, ఫోన్లో సంప్రదించగా తక్షణమే స్పందిస్తూ శ్రీకాకుళం రెడ్ క్రాస్ వారితో సంప్రదించి తక్షణమే ఐదు యూనిట్లు బ్లడ్ బాధిత గర్భిణీ మహిళకు అందించి తల్లి బిడ్డల ప్రాణాలు కాపాడడం జరిగిందని తెలిపారు.

శానిటేషన్ యూజర్ చార్జీలపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర -పార్వతీ పురం టౌన్: శానిటేషన్ యూజర్ చార్జీలపై వార్డులలో ప్రజలకు సంభందిత పారిశుధ్య సిబ్బంది అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ రామప్పలనాయుడు ఆన్నారు. పట్టణంలోని పలు వార్డులలో మంగళవారం క్షేత్రపర్యటన చేసి పారిశుధ్య పనులను పరిశీలించారు క్లాప్ అమలలో శతశాతం లక్ష్యాలు సాధించాలన్నారు. యూజర్ చార్జీలు వసూళ్లు ముమ్మరం చేయాలన్నారు.శానిటరీ ఇన్స్పెక్టర్ మురళి తదితరులున్నారు. ...

యూట్యూబ్‌తో విప్లవాత్మకమైన మార్పులు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కేశవరావు

విశాలాంధ్ర -శృంగవరపుకోట: యూట్యూబుతో అనేక విప్లవాత్మకమైన మార్పులొచ్చాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్. కేశవరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'యూట్యూబ్ ఫౌండేషన్ డే' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి 21వ శతాబ్దంలో సాంకేతిక పరిజ్ఞాన యుగంలో యూట్యూబ్ అనేది ప్రపంచవ్యాప్తంగా ఉండేటటువంటి ప్రజలకి చైతన్యాన్ని, విజ్ఞానాన్ని, వినోదాన్ని అందించడమే కాక విద్యార్థి లోకానికి కూడా యూట్యూబ్ అనేకమైనటువంటి కొత్త కార్యక్రమాలు ద్వారా ఎంతో దోహదకారిగా ఉందన్నారు. అందుచేత విద్యార్థులు యూట్యూబ్ విజ్ఞానాన్ని అందిపుచ్చుకొని, ఉన్నత పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని, తమ అభివృద్ధిలో ముందడుగు వేయాల్సిన అవసరం ఉందని సూచించారు. తరగతి విద్యకే పరిమితం కాక కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌లో మంచి ఫలితాలు సాధించి, మంచి ఉద్యోగాలు పొందడానికి, మంచి జీవనానికి కూడా దోహదంచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వాసుదేవరావు, డాక్టర్ రవీంద్రనాథ్, వలీ ఖాన్, శ్రీలక్ష్మి, ఈరన్న, శ్రీనివాసరావు, భాస్కర్, బి.సంధ్యారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

బైక్ ఢీకొని విద్యార్థికి గాయాలు

విశాలాంధ్ర-బెలగాం : మోటార్ సైకిల్లు ఢీకొనడంతో విద్యార్థికి గాయాలైన సంఘటన జరిగింది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సీతానగరం మండలం పాపమ్మవలస గ్రామానికి చెందిన వంగపండు కార్తిక్ పార్వతీపురం ఎస్.వి.డి కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుచున్నాడు. కళాశాలకు వెళ్లాలని టైం ఐపోతుందని తన తండ్రి మోటార్ సైకిల్ పై వెళ్లి తిరిగి ఇంటికి తన మిత్రుడు దుమ్మరి పవన్ తో కలసి వస్తుండగా కళాశాల దాటిన తరువాత కొత్తవలస దుర్గ చెట్టు కోవెల సమీపంలో మోటార్ సైకిల్ పై ఎదురుగా వస్తున్న వ్యక్తి రోడ్లపై గోతులు ఉండడం వలన తన వాహనాన్ని అకస్మాత్తుగా వీరి వాహనాన్ని ఢీకొనడం వలన క్రింద పడిపోవడంతో కార్తిక్ కు తీవ్ర గాయాలయ్యాయి. స్పందించిన స్థానికులు వెంటనే 108 వాహనంలో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందించారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఔట్ పోస్టు పోలీసులు తెలిపారు.

యశస్వినిపై అట్రాసిటీ కేసు పెట్టడాన్ని ఖండిస్తున్నాం

జనసేన నాయకులు గురాన అయ్యలు

విశాలాంధ్ర -విజయనగరంటౌన్: బొగ్గుల దిబ్బ వద్ద నివాసము ంటున్న నిరుపేదల ఇళ్ల తొలగింపును నిరసిస్తూ, బాధితుల తరుపున ప్రశ్నించినందుకు పాలవలస యశస్వినిపై అట్రాసిటీ కేసు నమోదు చేయడాన్ని జనసేన పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని గురాన అయ్యలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంటనే ఆమెపై పెట్టిన కేసును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్ ఇలా తప్పుడు కేసు పెట్టడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి సంస్కృతి రాజకీయాల్లో శ్రేయస్కరం కాదన్నారు. కేసులకు తమ పార్టీ నాయకులు భయపడే ప్రసక్తే లేదన్నారు. న్యాయపరంగా కేసులను ఎదుర్కొంటామన్నారు.

క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-రేగిడి : రేగింది ఆమదాలవలస మండలంలోని సంకిలి గ్రామంలో ప్రాథమిక ఉప కేంద్రం ఆధ్వర్యంలో క్యాన్సర్ పై ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ ఎంఎల్ హెచ్పీ ఎన్. దుర్గాదేవి ఆధ్వర్యంలో విద్యార్థులతో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తపోటు, ఒత్తిడి, ఉత్సాహం క్యాన్సర్ ను ఓడించడంలో సైక్లింగ్ ఉపయోగపడుతుందన్నారు.ర్యాలీలో ఆశ కార్యకర్తలు సుశీల, నాగమణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

సువర్ణముఖి నదిపై నిర్మిస్తున్న బ్రిడ్జి కు అవసరమైన నిధులు విడుదల చేయాలి

ఆర్ అండ్ బి శాఖ మంత్రి రాజాను కోరిన రాష్ట్ర టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: సీతానగరం స్వర్ణముఖీ నది పై అంతర రాష్ట్ర వంతెన త్వరితగతిన నిర్మాణం పూర్తి కొరకు అవసరమైన నిధులు విడుదల కొరకు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖా మంత్రి దాడిశెట్టి రాజాకి మంగళవారం ప్రసన్న కుమార్ అందజేశారు. టిడ్కో చైర్మన్. ప్రసన్న కుమార్ విజయవాడలో మంత్రి దాడిశెట్టి రాజా ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్ప గుచ్చం దుశ్శాలువాతో ఘనంగాసత్కరించారు పార్వతీపురం నియోజక వర్గ ప్రజల చిరకాల కోరిక అయినటువంటి ఆంధ్రా, ఒరిస్సా రాష్ట్రాలను కలిపే వంతెన ప్రస్తుతం బ్రిడ్జి పిల్లర్లు నిర్మాణం పూర్తి అయిన ఫోటోలను చూపిస్తూ మిగిలిన పనులు పూర్తి చేయడం గురుంచి ప్రస్తుత ఆవశ్యకతను గురుంచి మంత్రివర్యులకి సవివారముగా వివరించారు. ప్రస్తుతం ఉన్న బ్రిడ్జి కొన్ని దశాబ్దాలు క్రింద నిర్మించినది అగుట వలన తరుచు రిపేర్లు మరియు ట్రాఫిక్ ఇబ్బందులు గురిఅగుట వలన నియోజక వర్గ ప్రజల తరుపున ప్రాంత అభివృద్ధి కోసం నివేదిక అందజేశారు. అనంతరం చైర్మన్ ఇచ్చినటువంటి వినతి పై మంత్రి వర్యులు స్పందిస్తూ ఇచ్చినటువంటి వినతి పై తప్పకుండా తక్షణమే చర్యలు తీసుకోనే విధముగా అధికారులకు తగు సూచనలు చేస్తానని అవసరమైన నిధులు విడుదలకు హామీ ఇచ్చారని ప్రసన్నకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్ అండ్ బి అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశాలకు పూర్తి సమాచారంతో రావాలి

విశాలాంధ్ర-రామభద్రపురం: ప్రభుత్వ అధికారులందరూ పూర్తి సమాచారంతో రాకుండా వట్టి చేతులతో రావడం విడ్డూరంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే సంబంగి వెంకట చిన్నప్పలనాయుడు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చొక్కపు లక్ష్మణరావు అధ్యక్షతన, మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఎంపీపీ మాట్లాడారు. గ్రామాలలో ప్రజా ప్రతినిధులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.. అధికారులందరూ బాధ్యతగా పనిచేసే గ్రామాల అభివృద్ధిపై దృష్టిసారించాలని ఆయన అధికారులకు ప్రజాప్రతి నిధులకు కోరారు. అనంతరం వివిధ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ముందుగా నాడు నేడు కార్యక్రమంలో భాగంగ విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు ఎంతవరకు చేపట్టారో ఎంఈఓ తిరుమల ప్రసాద్ రావు ను అడిగి తెలుసుకున్నారు. ఫే జ్ వన్, ఫేజ్ 2 లో చేపట్టిన పనులు సక్రమంగానే జరిగాయని చిన్న చిన్న పనులు పూర్తి కావాల్సి ఉందని అవి కూడా కొద్ది రోజుల్లో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. సమావేశానికి వచ్చే ముందు అధికారులందరూ పూర్తి సమాచారంతో రావాలని లేదంటే సమా వేశానికి వచ్చి తెల్ల మొఖం వేయడం ఎందుకని, ప్రజాప్రతినిధులకు ఏం సమాచారం చెబుతారని డిఈ ను. ఎమ్మెల్యే ప్రశ్నించారు. కార్య క్రమంలో జిల్లా ప్రాదేశిక సభ్యులు అర్పికొండ సరస్వతి, సర్పంచులు, పాల్గొన్నారు.

పుల్వామా దాడిలో వీర మరణం పొందిన సిఆర్పిఎఫ్ జవాన్లకు ఆత్మ శాంతి కలగాలి : ఏబీవీపీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో పట్టణంలో చైతన్య జూనియర్ కళాశాలలో బ్లాక్ డే కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మొదటి ఒకటో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరావు హాజరై మాట్లాడుతూ ఫిబ్రవరి 14వ తేదీ అనగా అందరికీ వీర జవాన్ యొక్క మరణాలు గుర్తుకు రావాలని ప్రేమికుల రోజు కాదని అన్నారు. ప్రతి వ్యక్తి భారతదేశ యొక్క చరిత్రను తెలుసుకోవాలని భారత దేశ%శీ% ఔనత్యాన్ని కాపాడాలని ప్రతి విద్యార్థిని విద్యార్థులు మీ తల్లిదండ్రుల యొక్క ఆశయాలు నెరవేర్చాలని అన్నారు . ఈ దేశానికి జవాన్లు అనేది వెన్నుముకని అలాంటి జవాన్లకు ప్రతి విద్యార్థిని విద్యార్థులు గౌరవించాలని ప్రతి వ్యక్తి కోసం పనిచేసే విధంగాతయారవ్వాలన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు కేశవరావు,రమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశయ సంస్థ ఘన నివాళులు

చీపురుపల్లి: జి.వి.ఆర్ కాలేజ్ గ్రౌండ్ ఆవరణలో ఆశయ యూత్ అసోసియేషన్, వారి ఆధ్వర్యంలో 4 సంవత్సరాల క్రిందట జమ్మూ కాశ్మీర్ సరిహద్దుల్లో ఉగ్రవాదుల దాడిలో వీరమరణం పొందిన భారత సైనికులు అయిన 40 మంది సి.ఆర్.పి.ఎఫ్ జవాన్ల వీర మరణం పొందిన వారికి ఆత్మకు శాంతి చేకూరాలనిలి ఆ దేవుణ్ణి ప్రార్థిస్తూ 2 నిమిషాలు మౌనం పాటించారు వారి కుటుంబలకు మనో ధైర్యం ఇవాలని అనంతరం వారికి జోహార్లు తెలియజేసారు. కార్యక్రమంలో ఆశయ యూత్. అసోసియేషన్ అధ్యక్షుడు రెడ్డి రమణ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించన వీరులనూ యావత్ జాతి మీ త్యాగం మరువదనీ దేశాన్ని కి మీరు చేసిన త్యాగం స్మరించుకుంటున్నాను. జవాన్ల అత్యున్నత త్యాగాన్ని ఎప్పటికీ మరువలేం. భారతదేశాన్ని బలమైన శక్తిగా నిర్మించడానికి జవాన్ల ధైర్యం మనకు ఆదర్శం అని నేటి యువతరం మిమ్మల్ని అదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వై లక్ష్మణరావు,చీలకయ్య కోచ్ నవీన్, సాయి యువత క్రీడాకారులు పాల్గొన్నారు.

బాలాజీ కళాశాలలో పుల్వామా అమరవీరులకు ఘన నివాళిలు

జామి: మండలంలోని భీమసింగి గ్రామంలోని శ్రీబాలాజీ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలో మంగళవారం పుల్వామా ఉగ్రదాడిలో అశువులు బాసిన వీర సైనికులకు నివాళి కార్యక్రమాన్ని నిర్వహించారు. రెడ్‌క్రాస్ జీవిత కాల సభ్యులు కె. మురళీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ముందుగా అమరవీరుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశ రక్షణలో భాగంగా సరిహద్దులో ప్రాణాలకు తెగించి మనల్ని, మన దేశాన్ని కాపాడుతున్న సైనికుల సేవలను ఎన్నటికీ మరువరాదన్నారు. ఫిబ్రవరి 14న ఉగ్రవాదులు సైనికులు వెళుతున్న వాహనంపై బాంబు దాడులు చేసారన్నారు. ఈదినంను అమర వీరులను స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కొత్తలి సూర్యారావు, ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, అధ్యాపకులు శాంతి తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో సిఐ జై భీమ్ ఆధ్వర్యంలో ఘనంగా పుల్వామా అమరులకు ఘననివాళులు

బొబ్బిలి: పుల్వామా సంఘటనలో అమరులైన వీరజవానుల చిత్ర పటాలకు మంగళవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయం వద్ద బొబ్బిలి స్పెషల్ ఎన్ఫోరసిమెంట్ బ్యూరో సీఐ జై భీమ్ నివాళులు అర్పించారు, స్థానిక న్యాయవాదులు బిఎస్ఆర్ మూర్తి, తుమరాడ గంగాధర్, మాస్ బాలు యాదవ్ మరియు బొబ్బిలి నియోజకవర్గం మాజీ సైనికుల సంక్షేమ సంఘ అధ్యక్షులు రెడ్డి దామోదర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం లో సెబ్ సీఐ జైబీమ్ మాట్లాడుతూ అమరులైన జవానులు జాతి రక్షణ కోసం వారి ప్రాణ త్యాగాలు చరిత్రలో మరువలేనివని త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో సెబ్ కార్యాలయ సిబ్బంది మరియు తరిదరులు పాల్గొన్నారు.